www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 17 మే 2023 5 కాకినాడ

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రోజు రోజుకి ఎండల తీవ్రత పెరుగుతున్నందున ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. వేసవిలో నూనె పదార్థాలు, వేపుళ్ళ కారం, మసాలా వినియోగాలను తగ్గించి తీసుకోవాలన్నారు. పుచ్చ కాయ, ద్రాక్ష, కర్బూజ వంటి పండ్ల రసాలను సేవించాలన్నారు. చల్లని మజ్జిగ, కొబ్బరి నీరు తీసుకోవాలన్నారు. తప్పనిసరిగా బయటకు వెళ్ళాల్సి వస్తే గొడుగు తీసుకొని వెళ్లాలని, కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు, రాజా అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు.

అడ్డుగోలుగా అడ్మిషన్లు

- నిబంధనలకు నీళ్లు.. • మాయ ప్రకటనలతో విద్యార్థులకు గాలం
- కనీస సౌకర్యాలు కల్పించని ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

విద్యా రంగంలో మాదే సంచలనం. అత్యుత్తమ ఫలితాలు మా సొంతం. ప్రభంజనం సృష్టిస్తున్న ర్యాంకుల సునామీ, మార్కుల వరద అంటూ అందమైన ప్రకటనలతో విద్యార్థులకు గాలం వేస్తున్న పలు ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలు ఊకదంపుడు ప్రచారం చేస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఉన్న కొన్ని ఇంటర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఒక ఎత్తు అయితే నిబంధనలను కూడా పాటించకుండా నడుపుతున్నారు. కొన్ని కళాశాలలు అనుమతులు లేకుండానే నడుస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 430 జూనియర్ కళాశాలలున్నాయి. వీటిలో 236 ప్రభుత్వ జూనియర్, 90 ఒకేషనల్ కళాశాలలు ఉన్నాయి. రాజమండ్రిలో 2, కాకినాడలో రెండు ఎయిడెడ్ 13 వరకూ ఎపి సోషల్ వెల్ఫేర్ కళాశాలలు ఉన్నాయి. అలాగే 190 ప్రైవేట జూనియర్ కళాశాలలున్నాయి. అన్నింటిలోనూ సుమారు 45మంది విద్యార్థులు చదువుతున్నారు. కాగా పలు ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా అధికారులు పట్టనట్టు ఉంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

అనుమతులు నిల్

కాకినాడ జిల్లా కేంద్రంలో ఆకాశ, ఆగస్యా కళాశాలలు అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ కళాశాలలు బ్రాంచిల పేరుతో ఒకటి రెండు కళాశాలలకు అనుమతులు తీసుకుని, 4,5 కళాశాలల ద్వారా అడ్మిషన్లు చేసి తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇటువంటి కళాశాలలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఆయా కళాశాలలకు గుర్తింపు లేకపోతే ఫలితంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు సక్రమంగా అందే అవకాశం ఉండదు. గుర్తింపు లేని కళాశాలలో చేరిన విద్యార్థులకు ఉపకార వేతనాలు రాక, సర్టిఫికెట్లు అందక ఉన్నత విద్యలో చేరేందుకు అనేక సమస్యలు ఏర్పడతాయి. నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నా పట్టింపు ఉండడం లేదు.

పట్టని నిబంధనలు

జిల్లాలో ఉన్న పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు వ్యాపారమే పరమావధిగా ఇంటర్ బోర్డు నిబంధనలను నీళ్లొదులుతున్నాయి. అనేక కళాశాలల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం తాగునీరు కూడా లేని పరిస్థితి కొన్ని కళాశాలల్లో కనిపిస్తోంది. ఇళ్లనుండి తెచ్చుకుంటున్న నీటిపైనే ఆధారపడాల్సి వస్తుంది. గాలి, వెలుతురు సక్రమంగా ఉండే తరగతి గదులు లేక చదువుపై శ్రద్ధ కనబర్చలేక పోతున్నామంటూ విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. సెక్షన్ కి 80 మంది విద్యార్థులు,కోటా ప్రకారం సీట్ల కేటాయింపు బిల్డింగ్ పర్మిషన్, లీజ్ అగ్రిమెంట్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్, పార్కింగ్ స్థలం, ఫర్నిచర్, కంప్యూటర్ గది,సిబ్బంది ఒరిజినల్ సర్టిఫికెట్లు, నాణ్యమైన బోధనను అందించే అధ్యాపకులు లేని కళాశాలలు జిల్లాలో అనేకం ఉన్నాయి. వీటిపై పరిశీలన జరిపి అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలే ఉత్తమం

అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ప్రశాంతమైన తరగతి గదులు, సైన్స్ విద్యార్థు లకు అన్ని రకాల ల్యాబ్ సదుపా యాలతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించే ప్రభుత్వ జూని యర్ కళాశాలలే ఉత్తమ మైనవి. ఇంటర్ బోర్డ్ విధి విధానాలు రూపొం దించ కుండానే నిబంధనలకు విరు ద్ధంగా కొన్ని కాలేజీలు గత నెల రోజుల నుంచే అడ్మిషన్ల వేట మొదలెట్టాయి. అంతే కాకుండా భారీగా ఫీజులు కూడా వసూలు చేస్తున్నారు.

ఎం.గంగా సూరిబాబు, ఎస్ఎఫ్ఐ కాకినాడ కార్యదర్శి

మెగా చెక్కును అందజేస్తున్న ఎంపి గీత, జడ్‌పి ఛైర్మన్ వేణుగోపాలరావు, కలెక్టర్ కృతికాశుక్లా

మత్స్యకార అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - కాకినాడ

మత్స్యకార అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, మత్స్యకారుల సంక్షేమంతో పాటు వారి జీవన స్థితిగతులలో సుస్థిరమైన అభివృద్ధి సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ లాండింగ్ కేంద్రాల నిర్మాణాలను చేపడు తోందని ఎంపి వంగా గీత తెలిపారు. బాపట్ల జిల్లా నిజాంపట్నంలో మంగళవారం నిర్వహించిన ఐదవ విడత వైఎస్ఆర్ మత్స్యకార భరోసా కార్యక్రమంలో రాష్ట్రంలోని 1,23,519 మంది మత్స్యకార కుటుంబాలకు ఈ ఏడాది వేట నిషేధ కాలంలో జీవన భృతి నిమిత్తం ఒక్కక్కరికీ రూ.10 వేల చొప్పున 123.52 కోట్ల ఆర్థిక సహాయాన్ని, డా.బిఆర్ అంబేద్కర్-కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఒఎన్‌జిసి పనుల కారణంగా జీవనోపాధి కోల్పోయిన 23,458 మంది మత్స్యకారులకు 107.91 కోట్ల సహాయాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశారు. కార్యక్రమాన్ని కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలు నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎంపి గీత, కలెక్టర్ కృతికా శుక్లా, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణగోపాలరావు, కుడా ఛైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జడ్‌పి వైస్ ఛైర్ పర్సన్ మెరుగు పద్మలత పాల్గొని జిల్లా లబ్ధిదారులకు ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఏప్రియల్ 15 నుండి జూన్-14 వరకూ ఈ సంవత్సర సముద్ర వేట నిషేధ కాలానికి గాను, కాకినాడ జిల్లాలోని 24,147 మత్స్యకార కుటుంబాలకు వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పథకం 5వ విడత ద్వారా రూ.24 కోట్ల 14 లక్షల 70 వేల ఆర్థిక సహాయం చెక్కును లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా ఒఎన్‌జిసి సంస్థ పైపులైన్లు, డ్రెడ్జింగ్ పనుల కారణంగా జిల్లాలోని తాళ్లరేవు మండలంలో జీవనోపాధి కోల్పోయిన 7,050 మత్స్యకారులకు ఒక్కక్కరికీ రూ.46వేల చొప్పున రూ.32 కోట్ల 43 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖధికారి పి.సత్యన్నారాయణ, సహాయ సంచాలకులు కె.శ్రావణి, కె.కరుణాకరరావు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తాళ్లరేవుకు ఒఎన్‌జిసి రూ.32.43 కోట్ల పరిహారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మత్స్యకారులకు ఒఎన్‌జి.సి. ఇవ్వాల్సిన నష్టపరిహారంలో భాగంగా తాళ్లరేవు మండలానికి 7,050 మంది లబ్ధిదారులకు గాను రూ. 32 కోట్ల 43 లక్షలు వచ్చినట్లు తాళ్లరేవు మత్స్య శాఖ అధికారి గోపి తెలిపారు. మూడో విడత పరిహారంలో భాగంగా ఒక్కో లబ్ధిదారుడికి రూ.46,000 వారి ఖాతాల్లో జమ కానున్నట్లు తెలిపారు. మత్స్యకార భరోసాలో భాగంగా మండలంలో 4, 910 మంది లబ్ధిదారులకు గాను ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.4.91 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు.

ఆటో డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ చేస్తున్న పెంకే శ్రీనివాస్

ఆటో డ్రైవర్లకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడరూరల్

స్థానిక సూర్యారావుపేటలో సాగర తీర ఆటో యూనియన్ సభ్యులు 130 మందికి టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ యూనిఫాం షర్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోలు ధరలు పెరిగి పోయిన సమయంలో ప్రజలందరికీ మీరు అందుబాటులో ఉండి వారి రవాణా ఖర్చు తగ్గించి మేలు చేసినందుకు ఆటో వారిని అభినందించారు. ఆటో వారిని ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ఆటోలని ఎక్కడపడితే అక్కడ ఆపకుండా ట్రాఫిక్ కి అంతరాయం కలక్కుండా చూడాలని కోరారు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో వారికి అన్ని విధాల మద్దతుగా ఉంటామన్నారు. కార్యక్రమంలో రాందేవ్ సీతయ్య దొర, ఎజ్జల బాబ్జి, మెలపిల్లి జగన్నాథం, వై .రమణ, ఎం కొండబాబు, పి తాతారావు, ఆటో యూనియన్ అధ్యక్షుడు కంబాల కోటేశ్వరరావు , ఉపాధ్యక్షుడు తాడి జాను, కార్యదర్శి జి ఆనంద్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

భానుడి ప్రతాపం

- వడగాల్పులు... ఉక్కబోత
- వేసవి తాపానికి అల్లాడుతున్న ప్రజ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ఒకవైపు వేసవిలో భానుడు ప్రతాపం భరించలేనంతగా ఉష్ణోగ్రతలు నమోదు అవ్వడంతో జనం ఆ తాపాన్ని తట్టుకోలేక విలవిల్లాడు తున్నారు. సామర్లకోట మండలంలో మంగళవారం ఎండల తాపం 44 డిగ్రీలు నమోదైంది. దానితో ప్రజలు తీవ్ర వడ దెబ్బకు గురవుతున్నారు. ఈ పరిస్థితి మరికొన్ని దినాలు ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండక తప్పదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఉష్ణోగ్రత 44 డిగ్రీలు చూపిస్తున్నా వచ్చే వేడిమి మాత్రం 50 డిగ్రీలు దాటేంతగా ప్రభావం కనిపిస్తోంది. దానితో వద్దులు, చంటి పిల్లలు, దీర్ఘకాలిక బలహీనతలు గల ప్రజలు తాపానికి అల్లాడుతునానరు. కొందరు ఎసిలు ఉపయోగించుకుని సేదదీరుతుండగా, పేద, మధ్య తరగతి ప్రజల పరిస్థితి నిప్పుల కుంపటిలో పడినట్టుగా ఉంది. ఉదయం 8 గంటల నుంచే ఎండల తీవ్రత కనిపిస్తూ వడగాలులు వీస్తుండగా ప్రజలు బయట తిరగలేని పరిస్థితి ఏర్పడుతోంది. వడగాడ్పులకు తోడు ఉక్కపోతతో జనం అవస్థలు పడుతున్నారు. గత నెలాఖరు వరకూ ఒక స్థాయిలో ఎండలు జిల్లాలో ఉండగా, ఈ నెల తొలి వారంలో కురిసిన వర్షాలు ప్రజానీకానికి కొంత ఊరట కలిగించాయి. తిరిగి మూడు, నాలుగు రోజులుగా క్రమంగా పెరుగుతుండగా మంగళవారం మరింతగా పెరిగాయి. మంగళవారం ఎండ తీవ్రత అధిక ఉష్ణోగ్రతలకు ఉక్కుబోత వాతావరణానికి ప్రజలు తీవ్రంగా తల్లాడిల్లారు. ఒక పక్క చిన్నారులు, వృద్ధుల అవస్థలు అయితే చెప్పనక్కర్లేదు. కాకినాడ రోడ్డులో వాహనాలు ఎండ దాటికి వాహనాలు పక్కన ఆపి కొబ్బరి బొండాలు, చెరకు రసాలు వంటి శీతల పానియాలు సేవించి సేదతీరారు. మరో వైపు విద్యుత్ కోతలు అధికంగా ఉండటంతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం. ఎండల తీవ్రత కారణంగా రోడ్లపై జనసంచారం లేక రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి.

కాకినాడ రోడ్డులో చెట్ల కింద శీతల పానియాలు సేవిస్తున్న ప్రయాణీకులు

తాళ్లరేవు రహదారిలో మండుటెండ లో సైకిల్‌పై ఉప్పు వ్యాపారి

• మండుటెండలో బతుకు బండి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవులో మంగళవారం 45 డిగ్రీల ఎండ వేడిమి, వడగాడ్పులు లెక్కచేయకుండా సైకిల్‌పై ఉప్పు అమ్ముకుని జీవించే శ్రమజీవి తాను సైకిల్‌పై తెచ్చిన ఉప్పు బస్తా ఉదయం అంతా ఆయా గ్రామాల్లో అమ్ముకుని మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జాతీయ రహదారి 216పై ఇంటికి తిరిగి పయనమై వెళుతుండగా ప్రజాశక్తి క్లిక్ మనిపించింది. శ్రమైక జీవన సౌందర్యానికి ఈ శ్రమజీవి కష్టం అద్దం పట్టేలా ఉంది.

బాలికల వసతిగృహం-1ను ప్రారంభిస్తున్న ఎంపి గీత, కలెక్టర్ కృతిక శుక్లా

సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి - కాకినాడ

సంక్షేమ వసతిగృహాల్లో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. మంగళవారం జగన్నాధపురంలో నూతనంగా నిర్మించిన ధీరుభాయ్ అంబానీ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం-1 ను ఎంపి వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, కుడా ఛైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.పవన్ కుమార్, బి. వీరలింగేశ్వరరావు, పిల్లి జ్యోతి, సంక్షేమ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా మాట్లాడుతూ రూ.60 లక్షల రిలయన్స్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో కళాశాల వసతి గృహ నిర్మాణాన్ని ఆరు నెలల్లోనే పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇంకా నిధులు అవసరమైన చోట జిల్లాలోని ఎంపి, ఎంఎల్ఎ ఫండ్స్ లో వసతి గృహాల ఆధునీకరణ పనులు చేపట్టామని, కాకినాడ ఆనంద నిలయంలో పెద్ద డార్మెంటరీని ఇటీవలే వినియోగంలోకి తీసుకువచ్చామన్నారు. లోక్ సభ మాజీ స్పీకర్ కే.శే. బాలయోగి కాకినాడలో చదివిన అంబేద్కర్ వసతి గృహాన్ని కూడా రూ.కోటితో ఆధునీకరణ పనులు చేపట్టినట్లు కలెక్టర్ కృతిక తెలిపారు. రిలయన్స్ కాకినాడ హెడ్ అజయ్ ఐక్య, సీనియర్ హెడ్ పి.సుబ్రహ్మణ్యం, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి, ఎపిఈడబ్ల్యుఐడిసి ఇఇ వి.లక్ష్మణరెడ్డి, ఏ.ఎస్.డబ్లులు జీ.జానీబాబు, పిఎస్‌వి సత్యనారాయణ, వాణి, అధికారులు పాల్గొన్నారు.

ఓపి దగ్గర ఎండలో పడిగాపులు కాస్తున్న రోగులు వారి బంధువులు

ఒపి కోసం ఎండలో పడిగాపులు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఒకవైపు 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో కాస్తున్న ఎండలకు ఉక్కిరి బిక్కిరవుతున్న తరుణంలో, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నుంచి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఒకవైపు పనిచేయని సర్వర్లు, మరో వైపు ఓపి చీటీ లేకపోతే ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి. మంగళవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎండలోనే ఓపి వద్ద నిరీక్షిస్తూ క్యూ లైన్ లోనే గంటల తరబడి నిలిచిన ఉన్నారు.అత్యవసర విభాగం వద్ద ఇవ్వాల్సిన ఓపి చీటీలు ఇవ్వకుండా సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో, రోజు 5000 నుంచి 6000 మంది ఆసుపత్రికి వచ్చే రోగులు పరిస్థితి అగమ్య గొచరంగా మారింది. వేసవి దృష్టిలో ఉంచుకొని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తేనే గానీ, ఇక్కట్లు తప్పేలా లేవని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న డిఎస్‌పి లలితకుమారి

మహిళా పోలీసుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

లా అండ్ ఆర్డర్ నిర్వహణలో మహిళా పోలీసుల పాత్ర కీలకమని పెద్దాపురం డిఎస్పి కె.లలిత కుమారి అన్నారు. ప్రత్తిపాడులో మంగళవారం పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో మహిళా పోలీసుల ఒక్కరోజు శిక్షణ తరగతులకు లలితాకుమారి ముఖ్య అతిధిగా విచ్చేశారు. మహిళా పోలీసులు మహిళల భద్రత, బాలికలకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్‌పై ప్రచారం నిర్వహించాలని, సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, బాల్య వివాహాలు, డ్రగ్స్ ప్రభావంపై, ప్రజలను చైతన్యవంతులను చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు మహిళా పోలీసులు పాల్గొన్నారు. **రౌతులపూడి**లో పెద్దాపురం డి.ఎస్.పి కె.లతాకుమారి మంగళవారం పర్యటించారు. ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ రౌతులపూడి కేంద్రంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంతో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడినట్టు తెలిపారు. మార్కెట్ సెంటర్‌లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తాత్కాలికంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. ఆమె వెంట ప్రతిపాడు సీఐ కిషోర్ బాబు, తుని రూరల్ సీఐ సన్యాసిరావు ఎస్ఐలు స్వామి నాయుడు. శోభన్ బాబు, డిసిసిబి డైరెక్టర్ మధు. ఎంపిపి ఎల్.శ్రీను ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

మాట్లాడుతున్న డిఎస్‌పి మురళీకృష్ణారెడ్డి

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ డి.ఎస్.పి మురళీ కృష్ణరెడ్డి హెచ్చరించారు. మంగళవారం సర్పవరం జంక్షన్ స్పందన ఫంక్షన్ హాల్లో సి.ఐ ఆకుల మురళీకృష్ణ ఆధ్వర్యంలో సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో, లారీ యునియన్ సభ్యులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగహన సదస్సు నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, లారీ డ్రైవర్లు అధిక లోడుతో, మద్యం సేవించి వాహనాలను నడపరాదని చెప్పారు. లారీ ట్రాక్టర్ ఆటోలకు వెనుక ముందు పక్కలకు రేడియం స్టికర్స్ అంటిచుకోవాలని వాటిని తరచుగా శుభ్రపరచుకోవాలని సూచించారు. వాహనాలను రహదారుల పక్కన ఎట్టి పరిస్థితుల్లోనూ నిలుపకూడదని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనం ఇచ్చినట్లయితే యజమానిపై కేసు నమోదు అవుతుందన్నారు. వాహన ఫిట్నెస్కు సంబంధించిన డాక్యుమెంట్స్ ఆర్‌సి, ఇన్స్యూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా వాహనాలు నడిపినట్లయితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కాకినాడ నగర ఆటో యూనియన్ కమిటీ ఉపాధ్యక్షులు సర్పవరం యూనియన్ గౌరవ అధ్యక్షులు పలివెల విజయ్‌కుమార్, సర్పవరం యూనియన్ అధ్యక్షులు కుమార్, వలసపాకల వాకలపుడి ఆటో యునియన్ అధ్యక్షులు కార్యదర్శులు, సభ్యులు, లారీ ట్యాంకర్ అసోసియేషన్ అధ్యక్షులు పోసిన నాగ వెంకట రామన్న దొర, కార్యదర్శి వై.కొండలరావు, కోశాధికారి సూరిబాబు, టాంకర్ లారీ డ్రైవర్లు, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

కరపలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

డెంగీపై అప్రమత్తం...

అవగాహన సదస్సులు.. ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మంగళవారం డెంగీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలు ముఖ్యకేంద్రాల్లో వైద్యాధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు డెంగీ కారకమైన దోమల నివారణపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు.

పెద్దాపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ సెంటర్లో జాతీయ డెంగ్యూ నివారణ ర్యాలీని మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర ప్రారంభించారు. ర్యాలీలో అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ మౌనిక,సానిటరీ ఇన్స్పెక్టర్ దావీదు రాజు, పిపి యూనిట్ హెచ్‌వి వీరలక్ష్మి, మెప్మా సీఎం ఎం.వెంకటలక్ష్మి, ఆర్‌పిలు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, మున్సిపల్ పారిశుధ్య కార్యదర్శులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** నగర పంచాయతీ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సులో దోమల నివారణకు తీసుకుంటున్న చర్యలపై కమిషనర్ కెవి. కొండలరావు వివరించారు. కార్యక్రమంలో ఏలేశ్వరం చైర్పర్సన్ అలమండ సత్యవతి, శిడగం వెంకటేశ్వరరావు, తొండారపు రాంబాబు, మున్సిపల్ మేనేజర్ కె.శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఇఒ భాస్కరరావు, ఎస్‌యుఒసి హెచ్‌జి ఆనంద్ పాల్గొన్నారు. **కరప** పిహెచ్‌సి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, హెచ్ వీలు, మెడికల్ సిబ్బంది డెంగీ నివారణ ర్యాలీ నిర్వహించారు. కొబ్బరి బొండాలు, కాళీ బాటిల్స్, టైర్లు, మురుగునీటి కుంటలు, డ్రైనేజీలు, వంటివి డెంగు దోమలకు ఆవాసాలుగా ఉంటాయని, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకున్నట్లయితే దోమలను నిర్మూలించు కోవచ్చని సూచించారు.

పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

ఏలేశ్వరంలో డెంగీ నివారణపై వివరిస్తున్న వైద్య సిబ్బంది

కార్టూ'నిజం'



సారు.. అనుభవంతో చెప్తున్నార్రా..!!!

ఆటపాటలతో విజ్ఞాన బోధన

ఎంఎస్‌ఎన్ వేసవి శిబిరంలో మాట్లాడుతున్న ఉప తనిఖీ అధికారి గణేష్ బాబు

ప్రజాశక్తి - కాకినాడ

ఆట పాటలతో విజ్ఞానం అందించడమే వేసవి వినోదమని ఉప తనిఖీ అధికారి ఎల్. గణేష్ బాబు అన్నారు. స్థానిక జగన్నాధపురం ఎంఎస్ఎన్ ఛారిటీస్ హై స్కూల్‌లో వేసవి వినోదం కార్యక్రమం మంగళవారం ఆయన ప్రారంభించారు. మంచి కార్యక్రమాలు చేపడుతున్న వి.బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కె.సత్యనారాయణ, పాఠశాల కరస్పాండెంట్ పి.బాబూరావులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో 23 పాఠశాలల నుండి 87 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వేసవి వినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాలుగు నుండి 7వ తరగతి విద్యార్థులు జూనియర్స్ గాను 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులను సీనియర్స్‌గాను విభజించి వివిధ అంశాలపై శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. రేవతి సైన్స్ ఫౌండేషన్ అధ్యక్షులు కె.శ్రీకృష్ణ సాయి విద్యార్థులకు అనేక సైన్స్ ప్రయోగాలపై, పిల్లి గోవింద రాజులు విద్యార్థులకు పప్పెట్రీపై శిక్షణను ఇచ్చారు. బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకష్ణ తన హాస్య గుళికలతో విద్యార్థులకు వినోదాన్ని, విజ్ఞానాన్ని చిన్న చిన్న బహుమతులు అందజేశారు. **కాకినాడ కార్పొరేషన్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన శిబిరాలు తొమ్మిదవ రోజు జగన్నాధపురం గ్రంథాలయంలో బాల వేదిక కన్వీనర్, ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత నోరి బలరామకృష్ణ ముఖ్య అతిథిగా ప్రకృతి విద్యపై ఏ విధంగా అవగాహన చేసుకోవాలో పాట రూపంలో పాడి చక్కగా అవగాహనకల్పించారు. ఉపాధ్యాయుడు ఎస్‌వి రత్నం ఆంగ్లం ఏ విధంగా నేర్చుకోవాలో విద్యార్థులకు తెలిపారు. లైబ్రేరియన్ కె.కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ముఖ్య అతిధులు ఎం.జయలక్ష్మి, సమ్రిని లు విద్యార్థులకు నీతి కథలు చెప్పగా, కెవిఎల్ భగవాన్ విద్యార్థుల పుస్తక పఠనం చేయించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎల్‌ఎంవి ప్రసాద్, డిప్యూటీ లైబ్రరీ ఇన్‌చార్జ్ ఆర్.వెంకటరాము విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **పెద్దాపురం** యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో 8వ రోజు మంగళవారం సుమారు 200 మంది బాలలు పాల్గొన్న ఈ శిబిరంలో కాకినాడకు చెందిన పిల్లి గోవిందరాజు బొమ్మలు తయారు చేయటంలో, పూజిత సూర్యశ్రీ ఆత్మ రక్షణకు సంబంధించిన అంశాలపై కరాటే లో శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో కూనిరెడ్డి అరుణ,డి కష్ణ, అమృత, నమ్రత, ఐశ్వర్య, జోష్ణ, కూనిరెడ్డి రవి పాల్గొన్నారు. యాసలపు సూర్యారావు భవనంలో చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరానికి పముఖ కిరాణా వ్యాపారి మట్టే శ్రీనివాసరావు మంగళవారం ఇన్వెటర్ బహూకరించారు. పెద్దాపురం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం 9 వ రోజు మంగళవారం విద్యార్థులకు వివిధ క్రీడల్లో శికణ కథలు, పుస్తక పఠనంలో మెలకువలు నేర్పించారు. వాడపల్లి విమలా రాణి, గ్రంథాలయ అధికారి పాలంకి నాగరాజు, బుల్లయ్య,మరియమ్మ పాల్గొన్నారు.

కాకినాడ జగన్నాథపురం గ్రంథాలయంలో ప్రకృతి విద్యపై వివరిస్తున్న బలరామకృష్ణ

పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ వేసవి శిబిరానికి ఇన్వర్టర్ బహుకరిస్తున్న శ్రీనివాస రావు

నేరాలు ఘోరాలు

సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి లతాకుమారి

ముగ్గురు దొంగల అరెస్టు

- బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

గత కొంతకాలంగా ఒంటరిగా ఉన్న మహిళల మెడలో బంగారు ఆభరణాలను దొంగిలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ .విమివిలువ విలువచేసే 151 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దాపురం డి.ఎస్.పి లతా కుమారి తెలిపారు. మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె నిందితుల వివరాలు తెలిపారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడికి చెందిన పట్ల వరప్రసాద్, పారంశెట్టి హరిబాబులు స్నేహితులని, లివి బెట్టింగులకు, జల్సాలకు అలవాటు పడ్డారన్నారు. వీరికి జగ్గంపేట మద్యం షాపులో పెద్దాపురం మండలం తూర్పుపాకల గ్రామానికి చెందిన కొరిమెర్ల సతీష్ పరిచయం అయ్యాడన్నారు. ముగ్గురూ బెట్టింగులు, జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్నారన్నారు. గత ఏడాది ఏప్రిల్ 22న పెద్దాపురం సత్తిరెడ్డి పేటలో ముగ్గురూ మోటార్ బైక్‌పై వెళ్లి ఒంటరిగా ఉన్న మహిళ మెడలో చైన్ దొంగిలించారన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో సువ్వల గుంట వీధిలో ఒంటరిగా ఉన్న మహిళ మెడలో మోటార్ బైక్‌పై వచ్చి బంగారు గొలుసు దొంగిలించారన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ షేక్ అబ్దుల్ నబీ, వి.సురేష్ ఆధ్వర్యంలో ముమ్మర దర్యాప్తు ప్రారంభించారన్నారు. ఈ దర్యాప్తులో భాగంగా ఈ నెల 15వ తేదీన సిఐ, ఎస్ఐ లు పాండవుల మెట్ట వద్ద నిఘావేసి బంగారు ఆభరణాలను కాజేసిన అమ్మేందుకు మోటార్ బైక్‌పై వెళుతున్న ముగ్గురిని అరెస్టు చేశారన్నారు. వీరు గతంలో కాకినాడ, జగ్గంపేట, గండేపల్లి, రాజమండ్రి ప్రాంతాల్లో కూడా దొంగతనాలు చేశారన్నారు. ఈ కేసు దర్యాప్తులో విశేష కృషి చేసిన ఎస్ఐ అబ్దుల్ నబీ,ఎస్ఐ సురేష్, సిసిఎస్ ఎస్ఐ విజయ్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ బలరాం, రాఘవకృష్ణ, నాగరాజు, పీసీలు సూర్యచంద్ర, నాగేంద్రలను ఆమె అభినందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం జాతీయ రహదారి స్థానిక న్యూ గోపిక్స్ బార్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ కె సూర్యారావు తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం మృతుడికి సుమారు 55 ఏళ్ల ఉంటాయని, దీర్ఘకాలిక అనారోగ్యంతో మతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద గ్రామంలో మెహర్ ఆయిల్ వెనుక ఉన్న రామచంద్ర పేపర్ బోర్డ్స్ వర్కర్లు వెళ్లే మురికి కాలువలో సుమారు 45 నుంచి 50 సంవత్సరముల వయస్సు గల గుర్తుతెలియని మృతదేహాన్ని మంగళవారం ఉదయం గుర్తించినట్లు రూరల్ ఎస్.ఐ శివకృష్ణ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు ఈ ఫోన్ నెంబర్లలో 9440796592, 08855232100 సంప్రదించాలన్నారు.

మహిళా పోలీస్, ఎస్ఐపై జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని బలుసుతిప్ప సచివాలయం మహిళా పోలీస్ తేజ తనపై లేని పోని ఆరోపణలు చేసి, ఎస్ఐ చేత కొట్టించారని వారిద్దరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాట్రేనికోన మండలం బలుసుతిప్పకు చెందిన మల్లాడి అజయ్ జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. వివరాలు ఇవి.. వెల్డింగ్ పని చేసుకుంటూ హైదరాబాద్ లో ఉంటున్నానని అజయ్ అన్నారు. మే 1న బలుసుతిప్ప వచ్చానన్నారు. స్నేహితుడుతో కలిసి కిరాణా కొట్టు దగ్గర కూర్చుని ఉండగా మహిళా పోలీస్ తేజ వచ్చి ఇతనిలో గంజాయి కలుస్తున్నాడని బెదిరించడంతో ఆమెని ప్రశ్నించానన్నారు. దీంతో ఆమె మరుసటిరోజు శేషు అనే కానిస్టేబుల్‌ను తీసుకువచ్చి తనను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారన్నారు. అక్కడ ఎస్ఐ ఇష్టానుసారంగా కొట్టగా తనకు గాయమైందన్నారు. ఆకారణంగా లాకప్ లో పెట్టి కొట్టించిన మహిళా పోలీస్ తేజ పైనా, కొట్టిన ఎస్ఐ శ్రీనివాస్ పైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్‌పికి ఫిర్యాదు చేసినట్లు బాధితుడు అజయ్ తెలిపారు.

రూ.10 లక్షలతో రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

కామనగరువు పంచాయతీ పరిధిలోని 13వ వార్డు నల్ల ఎస్టేట్, గొల్ల కమ్యూనిటీ హాల్ పక్క రోడ్డు, జెడ్‌పిటిసి సభ్యుడు

భూమి పూజ చేస్తున్న సర్పంచ్

నిధి నుంచి విడుదలయిన నిధులతో రోడ్లకు మంగళవారం సర్పంచ్ నక్కా అరుణకుమారి భూమి పూజ చేశారు. ఆమె మాట్లాడుతూ మొత్తం రూ.10 లక్షల పంచాయతీ నిధుల నుంచి ఈ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నక్కా చంద్రశేఖర్, ఉపసర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ, కాంట్రాక్టరు గణేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే అనర్థాలను వివరిస్తూ యానాం పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్ అధ్యక్షతన ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని 'సే నో టు ప్లాస్టిక్ 'సేవ్ యానాం గ్రీన్ యానాం' అనే నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ యానాం పురవీధులలో ర్యాలీని సాగించారు. తొలుత ఆర్ఏఒ మునిస్వామి వద్ద ఆర్ఏఒ మునిస్వామి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ సిబ్బంది,హెల్త్ శ్యానిటరీ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ క్లబ్ యానాం పిల్లలు సభ్యులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఎంఎల్ఎ ల్యాడ్, పిడబ్ల్యుడి నిధులతో చేపట్టే రోడ్లు, డ్రెయిన్లు తదితర అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పిడబ్ల్యుడి ఇఇ సుందరేషన్ తో సమావేశమయి మాట్లాడారు. ప్రస్తుతం కీ.శే.రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుంచి యానాం బైపాస్ పుష్కర ముఖద్వారం వరకు రహదారి పనులు జరుగుతున్నాయన్నారు. కనకాలపేట పరిధిలోని గాయత్రినగర్‌లో రహదారి పనులు చేపట్టాలని, ఎంఎల్ఎ నిధులు మంజూరయినప్పటికి పనులు ఇంకా ప్రారంభించలేదని త్వరితగతిన ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు. కనకాలపేట డంపింగ్ యార్డు తరలించడానికి సంబంధించిన గోపాల్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో స్థలం లో నూతనంగా చెత్తను సేంద్రీయ ఎరువులుగా మార్చే కేంద్రం నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. తోటవారి వీధిలో డ్రెయినేజీ పనులకు వర్క్ ఆర్డర్, టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటకీ పనులు మాత్రం ప్రారంభంకాలేదని ఇఇ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం రాకముందే డ్రెయిన్లు, రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. గత సిఆర్ జెడ్ నిబంధనల వల్ల గోదావరిని ఆనుకుని ఉన్న ఫెర్రీరోడ్డు ప్రాంత పరిధిలోని కోనవెంకటరత్నం నగర్ తదితర ప్రాంతాల్లో రహదా రులు వేయడానికి తమకు అనుమతులు లేవని అధికారులు చెబుతున్నారని అయితే ఇటీవల కొత్తగా జరిగిన కోస్టల్ రెగ్యులేటరీ జోన్ అథారిటీ సమావేశంలో 50 మీటర్లలోపు నిర్మాణాలు చేసుకోవచ్చునని ఆమోదం తెలిపిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాల్లో సైతం రహదారుల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. రమాభాయినగర్, మెట్టకూరు ప్రాంతాల్లో లో-ఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని ఆర్ఏఒ మునిస్వామిని కోరారు.

భూమి ఆక్రమణపై ఆర్ఎఒకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

దేవస్థానం భూమి ఆక్రమణపై ఫిర్యాదు

స్థానిక దరియాలతిప్పలో ఉన్న శ్రీ భూసమేత శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం భూమి ఆక్రమణనకు గురైందని దాని నుంచి విడిపించాలని కోరుతూ స్థానిక బాలయోగి కాలనీ, దరియాల తిప్ప, సీతారామనగర్ గ్రామపెద్దల ఆధ్వ ర్యంలో ఆర్ఎఒ మునిస్వామికి వినతిపత్రం అందజేశారు. వేంకటేశ్వరస్వా మికి చెందిన సుమారు మూడెకరాల భూమిని మల్లాడి సత్తి బాబు అనే వ్యక్తి ఆక్రమించి నకిలీ పవర్ ఆఫ్ అటార్నీ సంపాదించాడని, చమురు సంస్థలకు లీజుకిచ్చి లబ్ధి పొందుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

నిర్మానుష్యంగా యానాం రోడ్లు

మండుతున్న ఎండలు .. నిర్మానుషంగా రోడ్లు

ఎండలు విపరీతంగా పెరగడంతో మంగళవారం యానాం ప్రధాన రహదారులు నిర్మానుషంగా మారాయి. ప్రజలందరూ వడగాల్పులకు బయటకు రాలేక ఇళ్లకే పరిమితమయ్యారు. అధికంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత పైబడి ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో వృద్ధులు,చిన్నారులు బయటకు రాకుండా నీడ పట్టున ఉండాలని వైద్య నిపుణులు సూచనలిస్తున్నారు.

నిత్యావసర వస్తువులు అందజేస్తున్న లయన్స్ సభ్యులు

మహిళల ఆర్థికాభివృద్ధికి లయన్స్ విజన్ సేవలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

మహిళల ఆర్థికాభివృద్ధికి లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్టు లయన్ శ్రీదేవి రెడ్డి తెలిపారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగులకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. శ్రీవాణి, మీనాక్షి ,న్యాయవాది యనమల రామం, అడబాల రత్న ప్రసాద్, కె.మునిరెడ్డి, రవిశంకర్ పట్నాయక్, రేలంగి బాపిరాజు, రాజా పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకంలో గృహ నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్. మహేష్ కుమార్ కోరారు. గృహ నిర్మాణ ప్రగతిపై హౌసింగ్, మెప్మా, నగరపాలక సంస్థ అధికారులతో మంగళవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో సమీక్షించారు. వివిధ లేఔట్లకు సంబంధించి గృహ నిర్మాణాలను వేగవంతంపై లేఔట్ లో ఏర్పాటు చేసిన నాలుగు యూనిట్లలోను రెండు షిఫ్టులుగా బ్రిక్స్ ఉత్పత్తి చేయాలని కాంట్రాక్టర్లు ఒక అంగీకారానికి వచ్చి వారికి అవసరమైన బ్రిక్స్‌ను వారే తయారు చేసుకునే విధంగా హౌసింగ్ సిబ్బంది తగు సహకారం అందించాలన్నారు. ఎడిసి సిహెచ్ నాగ నరసింహారావు మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారుల ంగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.35వేల బ్యాంకు లింకేజీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయా లని కోరారు. 9,622 మంది సభ్యులకుగాను 5,249 మందికి మాత్రమే బ్యాంకులింకేజీ అందిందని, మిగిలిన లింకేజీ విషయంలో బ్యాంకర్లతో సంప్రదించాలని సూచించారు. కొమరగిరి, ఏపీ త్రయం, పండూరు లేఅవుట్లకు సంబంధించి సుమారు 9,400 మంది ఇప్పటికే గృహ నిర్మాణాలకు ఆమో దం తెలిపారని, మిగిలిన ఐదువేల మంది నుంచి కూడా అగ్రి మెంట్లు తీసుకోవాలని సంబంధిత సిబ్బం దిని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఇఇ గుప్త, డిఇ కె.సత్యనారా యణరెడ్డి, టిపిఆర్ఒ ఎం.కృష్ణమోహన్, శ్రీనివాస్‌పట్నాయక్, మేనేజర్ వెంకటరాజు, ఎఇలు పాల్గొన్నారు.

8వ రోజుకు సమ్మర్ క్యాంపు

ప్రజాశక్తి-మండపేట

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ మంగళవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఈ క్యాంపుకు విద్యార్థుల హాజరవుతుండటంతో విశేష స్పందన లభించింది. స్థానిక ఏడిద రోడ్డులోనిశాఖ గ్రంథాలయాల్లో సమ్మర్ క్యాంపులకు విద్యార్థులు హాజరవుతున్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు భాస్కరరావు, హుస్సేన్, వెంకట్ తదితరులు విద్యార్థులకు డ్రాయింగ్, కథలు, స్పోకెన్ ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ తదితర విషయాలను విద్యార్థులకు నేర్పుతున్నారు.

దోమకాటుతో డెంగీ వ్యాప్తి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్త నూక రత్నం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంట్లోకి దోమలు రాకుండా నివారిం చాలన్నారు. జ్వరం, ఎముకల నొప్పులు, కళ్ళల్లో నుంచి నీరు కారడం, ఆకలి తగ్గి వాంత అయ్యేటట్లు ఉండడం, శరీరం మీద దద్దుర్లు రావడం, ముక్కు నుంచి రక్తం కారడం, రక్త విరోచనాలు, విపరీతంగా తలనొప్పి ఈ వ్యాధి లక్షణాలు అని అన్నారు. ఈ వ్యాధి వచ్చిన వెంటనే రోగిని ఆసుపత్రికి తర లించాలన్నారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, పి. పార్థసారథి పాల్గొన్నారు.

అడవిపేట వద్ద అక్రమ ఆక్వా చెరువు తవ్వుతున్న దృశ్యం

అక్రమ ఆక్వా చెరువు తవ్వకం అడ్డగింత

ప్రజాశక్తి-యంత్రాంగం

కాట్రేనికోన మండలం దొంతుకూరు గ్రామపంచాయతీ అడవిపేట గ్రామాన్ని ఆనుకుని ఉన్న స్కూలు వద్ద అక్రమంగా ఆక్వా చెరువు తవ్వుతుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ముదే నాగముని, మోకాదనబాబు, సబ్బతిసత్తిరాజు మాట్లాడుతూ ఈ అక్రమ ఆక్వాచెరువు వల్ల గ్రామ ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందుల కలుగుతాయని అక్రమ ఆక్వా చెరువు తవ్వకం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ యథావిధిగా పనులు సాగుతున్నాయన్నారు. అందువల్లే గ్రామస్తులంతా వెళ్లి అక్రమ ఆక్వా చెరువు తవ్వకం అడ్డుకున్నామన్నారు. అనుమతి తీసుకోకుండా చెరువు తగుతున్నారని ఇప్పటికే ఆక్వా చెరువుల వల్ల భూగర్భ జలాలు నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య సమస్య కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి అక్రమ ఆక్వా చెరువు తవ్వకం తక్షణమే ఆపాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ధన బాబు, వి.రెడ్డి, వి.ధనబాబు, జె.ధర్మ యోగి, కె.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. అక్రమ ఆక్వా చెరువు తవ్వకం తక్షణమే నిలిపివేయాలని, లేకపోతే గ్రామస్తులతో కలిసి ఉద్యమం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుదే దుర్గాప్రసాద్ తెలియజేశారు. గ్రామ ప్రజలతో ఆయన ఫోన్లో మాట్లాడారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ధరల నియంత్రణలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎంఎల్ఎ, అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు. ఉప్పలగుప్తం పంచాయతీ కామరాజుపేటలో టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఆనందరావు, టిడిపి నాయకులు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ చిల్లా జగదీశ్వరి, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గొలకోటి చిన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి -కరప

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం పథకాలు అందిస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. కరప గ్రామంలో మంగళవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమల తీరుని వివరించారు . ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారని అన్నారు, వైసిపి నాయకులు గోన శ్రీను తన సొంత ఖర్చులతో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, అధికారులు, కార్యకర్తలు, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, అనధికారులకు తన స్వగృహం వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి యాళ్ళ సుబ్బారావు, ఎంపిపి పింకే శ్రీ లక్ష్మీ సత్తిబాబు, వైస్ ఎంపిపి పాట్నీడి భీమేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు చింతా ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి లోహిదాస్, ఎంపీడీవో కర్రే స్వప్న, తహాశీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ ఎఇ సాన ఈశ్వర్ ప్రసాద్, ఎపి నెడ్కాప్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి రాఘవ, గోన శ్రీను, ముద్రగడ్డ వీరబాబు, మేడిశెట్టి రామ్ బుజ్జి, సవిలె రాజేష్, మారెళ్ళ వెంకట రమణ, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ కన్నబాబు

సత్యదేవా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి - అన్నవరం

లయన్స్ క్లబ్ సత్యదేవ అన్నవరం, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు క్లబ్ ప్రతినిధి డొంకాడ గిరి తెలిపారు. మంగళవారం అన్నవరం శివారు లో ఉన్న వన్ హెూటల్ వద్ద క్లబ్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో 2023 24 ఆర్థిక సంవత్సరంలో ఈ నూతన కార్యవర్గాన్ని లాంచన ప్రాయంగా ఎన్నుకున్నామన్నారు. క్లబ్ అధ్యక్షులుగా పడగడుగుల నానాజీ, కార్యదర్శిగా పంచాది గుర్రాజు, కోశాధికారిగా కాలిబోయిన సత్యనారాయణను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరందరూ వచ్చే నెలలో జరిగే కార్యవర్గ భేటీలో ప్రమాణ స్వీకారం చేస్తారని గిరి తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పర్వత జానకి రాజ బాబు, సునీత, ఎం.అర్జున్ రావు తదితరులు అభినందించారు.

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న పర్వత జానకి రాజబాబు

ముద్రగడను కలిసిన సామర్లకోట నాయకులు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కాకినాడ మాజీ ఎంపి ముద్రగడ పద్మనాభంను సామర్లకోటకు చెందిన పలువురు నాయకులు మంగళవారం కలిశారు. కిర్లంపూడి లోని ముద్రగడ గృహంలో ఆయ నను కలిసి పలు విషయాలపై చర్చించారు. ముద్రగడ తిరిగి రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నట్టు ఇటీవల వచ్చిన వార్త కథనాలపై సామర్లకోట పట్టణానికి చెందిన భారత్ మాతా సేవ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు గొరకపూడి చిన్నయ్య దొర, ప్రముఖ డాక్టర్ పసల సత్యానందరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి, తదితరులు ముద్రగడను కలిసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. అయితే తాను రాజకీయాల్లోకి తిరిగి వస్తున్న విషయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ముద్రగడ స్థానిక నాయకులకు తెలిపారు. కార్యక్రమంలో పట్టణా నికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



కిర్లంపూడిలో ముద్రగడను కలిసిన సామర్లకోట నాయకులు

రత్నగిరిపై షూటింగ్ సందడి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరి కొండ పైన మంగళవారం సినీ సందడి నెలకొంది. మైత్రి మూవీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న ఖుషి సినిమా సన్నివేశాలు ఆరంభయాయి శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ, సమంత హీరోయిన్‌గా నటిస్తున్నారు, ఈ చిత్రంలో సత్యదేవుని కళ్యాణ్ ఉత్సవాల ఘట్టాలను ప్రతిబింబించే సన్నివేశాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరించారు. అన్నవరంలో రెండు రోజులపాటు నిర్మించే ఈ చిత్రీకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం కూడా జరిగే షూటింగ్లో హీరో హీరోయిన్‌లపై సన్ని వేశాలు ఉంటాయని దర్శకుడు శివ ప్రజాశక్తి తెలిపారు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

G.O.P. 22/2023

(మైనర్లు అయిన చిట్టూరి కుమార్‌స్వామి, వయస్సు 15 మరియు చిట్టూరి వెంకటేష్, వయస్సు 14 సం॥లు కొరకు)

Between:

చిట్టూరి నాగేశ్వరరావు, S/o. విశ్వేశ్వరరావు, హిందువు, వయస్సు 38, R/o. వేమగిరి గ్రామం, కడియం మండలం, తూ॥గో॥జిల్లా. -పిటీషనర్

AND

చిట్టూరి నాగలక్ష్మి, W/o. నాగేశ్వరరావు, హిందువు, వయస్సు 36, గృహిణి, R/o. పెనికేరు గ్రామం, ఆలమూరు మండలం. -రెస్పాండెంటు

పై నెంబరు గార్డియన్ ఓ.పి. గ్రంధం నందు మైనర్లు అయిన చిట్టూరి కుమార్‌స్వామి మరియు చిట్టూరి వెంకటేష్‌లను పిటిషనర్ అయిన చిట్టూరి నాగేశ్వరరావు గారికి కస్టడీకి ఇప్పించవుని శ్రీ కోర్టు వారిని అనుమతులు కోరుచూ దాఖలు చేసిన గ్రంథము పై రెస్పాండెంటు అయిన మీకు ఏమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 28-6-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపవలెనని ఈ జనరల్ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపర్చడమైనది. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారిచే తీర్మానించబడును.

పల్లా గోపాలకృష్ణ (యాదవ్)
చావలి సునీత
రాజమండ్రి 16-5-2023 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి పిఠాపురం వారి కోర్టులో

H.M.O.P. No. 26/2023

Between:

వామిశెట్టి మంగాదేవి ...పిటీషనర్

మరియు

వామిశెట్టి బేబిరావు ...రెస్పాండెంట్

టు: రెస్పాండెంట్ :
వామిశెట్టి బేబిరావు, S/o. సూర్యనారాయణ, హిందూ, వయస్సు 34 సం॥లు, బిజినెస్ & వ్యవసాయం, డో.నెం. 2-50, రామాలయం వీధి, తమ్మవరం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, కాకినాడ J.C.J.C. Limits

నోటీసు

పై నెంబరు గల పిటీషన్‌లో పిటీషనర్ మీ నుండి విడాకులు కోరుతూ దాఖలు చేసుకున్న పిటీషన్‌లో మీరు రెస్పాండెంట్ అయి ఉన్నారు. పై నెంబరు గల పిటీషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల పిటీషన్ **ది. 21-06-2023వ** తేదీన వాయిదా అయి ఉన్నది. కావున ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై పిటీషన్‌లో మీకు వరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

॥ఇది శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం జారీచేయబడిన నోటీసు॥

పి.వి.ఎస్.ఆర్. మూర్తి, అడ్వకేట్
పిఠాపురం. డో.నెం. 4-2-133, కుచివారి వీధి,
ది.16-05-2023 పిఠాపురం. సెల్: 9848006149

పబ్లిక్ నోటీసు

ఈ పబ్లిక్ నోటీసు నాక్లయింటు **రాయపూడి విజయదుర్గ, వెంకటేశ్వరరావు** భార్య, డో.నెం. 4-64, పుల్లేటికుర్రు గ్రామం, అంబాజీపేట మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
1) నా క్లయింటు M/s. చోళమండలం ఇన్వెస్ట్‌మెంటు అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL), అమలాపురం బ్రాంచ్ నుండి రుణం తీసుకున్నాడు. రాయపూడి వెంకటేశ్వరరావు షెడ్యూలు ప్రాపర్టీ కోసం ది.11-04-2023న తన కుమార్తె రాయపూడి విజయదుర్గకు రిజిష్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంటు డీడ్‌ను అమలు చేశారు.
2) కాబట్టి ఈ పబ్లిక్ నోటీసు అందరికీ జారీ చేయబడుతుంది. షెడ్యూలు ఆస్తిపై ఏదైనా సంస్థకు క్లెయిమ్ /హక్కు /అభ్యంతరము ఉంది. వారు ఈ నోటీసు తేదీ నుండి ఏడు రోజులలోపు క్రింది సంతకం చేసిన వారికి డాక్యుమెంటరీ రుజువుతో ముందుకు రావాలి. లేకుంటే అది షెడ్యూలు ఆస్తిపై ఎలాంటి దావాలు లేదా అభ్యంతరాలు లేవని భావించారు. మరియు లావాదేవీ కొనసాగుతుంది.
<u>షెడ్యూలు:</u> డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, అంబాజీపేట సబ్ రిజిస్ట్రీ, అంబాజీపేట మండలం, పుల్లేటికుర్రు గ్రామ పంచాయితీ పరిధి, పుల్లేటికుర్రు గ్రామం, ఆర్.ఎస్.నెం. 175/1 విస్తీర్ణంలో 153.3 చ॥గ॥ స్థలం ఆర్.సి.సి. బిల్డింగు బేరింగ్ డో.నెం. 2-141/1, అసెస్‌మెంటు నెం. 2193 దీని ద్వారా పరిమితం చేయబడింది.
<u>తూర్పు:</u> రోడ్డు-34'. <u>పడమర:</u> వాసా శ్రీను గారి ఇల్లు-34'. <u>దక్షిణం:</u> వాసా శ్రీను గారి ఇల్లు-40".7'. <u>ఉత్తరం:</u> సి.సి.రోడ్డు-40".7'. అందులో అన్ని సులభతర హక్కులతో.

టి.శాంతి కమల
న్యాయవాది, అమలాపురం-533201,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 98665 45823

PUBLIC NOTICE

This Public Notice is given on instructions of my client **RAYAPUDI VIJAYADURGA, W/o. VENKATESWARA RAO,** Resident of D.No. 4-64, Pulletikurru Village, Ambajipeta, Dr.B.R. Ambedkar Konaseema District.
1) My client borrowing loan from **M/s. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED (CIFCL),** Amalapuram Branch. Rayapudi Venkateswara rao executed Registered Gift Settlement Deed in favour of his daughter Rayapudi Vijayadurga on 11-04-2023 for the schedule property.
2) Therefore this Public Notice is issued to all, they any body has claim / right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.
SCHEDULE: Dr.B.R.Ambedkar Konaseema District, Previously East Godavari District, Ambajipeta Sub Registry, Ambajipeta Mandal, Pulletikurru Grama Panchayat Areea, Pulletikurru Village, R.S.No. 175/1 an extent of 153.3 Square Yards Site with R.C.C. Building bearing D.No. 2-141/1, Assessment No. 2193 bounded by:
East: Road-34'. ***West:*** House of Vasa Srinu-34' ***South:*** House of Vasa Gandhi-40'.7". ***North:*** C.C.Road-40'.7". with all easementary rights therein.

By, T.SANTHI KAMALA,
Advocate, Amalapuram-533201,
Dr.B.R.Ambedkar Konaseema Dist.
Cell: 98665 45823

పబ్లిక్ నోటీసు

మా క్లయింటు పెద్దాపురం పట్టణం, శివాలయం వీధి వాస్తవ్యులు **మట్టే వెంకటేశ్వరరావు** గారి భార్య **మట్టే భువనేశ్వరి దేవి** గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,
మా క్లయింటు ది.06-04-2023వ సం॥రం తేదీన వారి యొక్క ఒరిజినల్ లింక్ క్రయ దస్తావేజు తేది.15-02-1975 దస్తావేజు నెం. 124/1975ను, కొన్ని కాగితములను ఒక బ్యాగులో పెట్టి పెద్దాపురం మెయిన్ రోడ్డులో ఉ॥12 గంటల ప్రాంతంలో పోగొట్టుకున్నారు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల మాకు గాని, మా క్లయింటుకు గాని అప్పగించగలరు. అట్లుగాక ఎవరైనా సదరు దస్తావేజును వారి స్వార్థ ప్రయోజనాలకు వాడుకొన చూచినట్లయితే అట్టివారిపై మా క్లయింటు జరిపించు చర్యలకు వారు బాధ్యులు కాగలరు.

చిటికిన కనక దుర్గారావు
చిటికిన చంద్రశేఖర్
అడ్వకేట్స్, కవాడి వీధి, పెద్దాపురం.
98483 21584, 92901 43993, 90309 52776

పబ్లిక్ నోటీసు

నాక్లయింటు **గోనమండ రాజశేఖర్** సూచనల మేరకు ఈ పబ్లిక్ నోటీసు ఇవ్వబడింది. వసంతరావు కుమారుడు, డో.నెం. 5-1, కదలి గ్రామం, రాజోలు మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
1) నా క్లయింటు M/s. చోళమండలం ఇన్వెస్ట్‌మెంటు అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL), అమలాపురం బ్రాంచ్ నుండి రుణం తీసుకున్నాడు. 1. గోనమండ వసంతరావుకు పూర్వీకుల ఆస్తి ఉంది. అతనితో ఆనందిస్తున్నప్పుడు అతను తన కుటుంబ సభ్యులను విడిచిపెట్టాడు. 1. గోనమండ బేబీపద్మావతి (భార్య), 2. గోనమండ రాజశేఖర్ (కొడుకు) మరియు 3. బర్తీ నిరోష (కుమార్తె) మరియు వారు ఆస్తిని అనుభవిస్తున్నారు.
2) గోనమండ బేబీపద్మావతిని ఆనందిస్తున్నప్పుడు ఆమె బర్తీ నిరోషాతో కలిసి ది.17-03-2023న డాక్యుమెంటు నెం.1107/2023 కింద గోనమండ రాజశేఖర్ అనుకూలంగా రిజిస్టర్డు సేల్ డీడ్‌ని అమలు చేసింది. షెడ్యూలు ఆస్తికోసం.
3) కాబట్టి ఈ పబ్లిక్ నోటీసు అందరికీ జారీ చేయబడుతుంది. షెడ్యూలు ఆస్తిపై ఏదైనా సంస్థకు క్లెయిమ్ /హక్కు /అభ్యంతరము ఉంది. వారు ఈ నోటీసు తేదీ నుండి ఏడు రోజులలోపు క్రింది సంతకం చేసిన వారికి డాక్యుమెంటరీ రుజువుతో ముందుకు రావాలి. లేకుంటే అది షెడ్యూలు ఆస్తిపై ఎలాంటి దావాలు లేదా అభ్యంతరాలు లేవని భావించారు. మరియు లావాదేవీ కొనసాగుతుంది.
<u>షెడ్యూలు:</u> డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, రాజోలు సబ్ రిజిస్ట్రీ, రాజోలు మండలం, కదలి గ్రామ పంచాయితీ పరిధి, కదలి గ్రామం, జీరోయిట్ డ్రై, ఆర్.ఎస్.నెం.531/1సి ఒక పరిధి 0-12 సెంట్లు ఆర్.సి.సి.తో 581 చ॥గ॥ స్థలానికి సమానం. ఈస్టర్న్ సైడ్ యకరంలో డో.నెం. 5-110 బేరింగ్ భవనం. పూర్తి యకరంలో 1-17 సెంట్లు. 2-38 సెంట్లు పరిమితి.
<u>తూర్పు:</u> శ్రీ కపోతేశ్వరస్వామి ఆలయ భూమి. <u>పడమర:</u> ఉప్పే కృష్ణమూర్తి భూమి. <u>దక్షిణం:</u> ఆర్ అండ్ బి రోడ్డు. <u>ఉత్తరం:</u> గోసంగి భూలోకం భూమి. అందులో అన్ని సులభతర హక్కులతో.

టి.శాంతి కమల
న్యాయవాది, అమలాపురం-533201,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 98665 45823

PUBLIC NOTICE

This Public Notice is given on instructions of my client **GONAMANDA RAJASEKHAR, S/o. VASANTHARAO,** Resident of D.No. 5-1, Kadali Village, Razole Mandal, Dr.B.R. Ambedkar Konaseema District.
1) My client borrowing loan from **M/s. CHOLAMANDALAM INVESTMENT AND FINANCE COMPANY LIMITED (CIFCL),** Amalapuram Branch, 1. Gonmanda Vasantharao has got ancestral property. While enjoying by him, he died intestate, leaving behind his family menbers by name 1. Gonamanda Babypadmavathi (Wife), 2. Gonamanda Rajasekhar (Son) and 3. Barthi Nirosha (Daughter) and they are enjoying the property.
2) While enjoying by Gonamanda Babypadmavathi, she along with Barthi Nirosha executed Registered Sale Deed in favour of Gonamanda Rajasekhar on 17-03-2023, under Document No. 1107/2023 for the schedule property.
3) Therefore this Public Notice is issued to all, they any body has claim / right/ objection over the schedule property, they shall come forward with documentary proof within Seven days from the date of this notice to the under signed, else it shall be deemed that there are no claims or objections over the schedule property, and the transaction will be proceeded with.
SCHEDULE: Dr.B.R.Ambedkar Konaseema District, Previously East Godavari District, Razole Sub Registry, Razole Mandal, Kadali Grama Panchayat Area, Kadali Village Zeroit Dry, R.S.No. 531/1C an extent of Ac. 0-12 cents equalant ot 581 Square Yards Site with R.C.C. Building bearing D.No. 5-110in Eastern side Ac. 1-17 cents our of full Ac. 2-38 cents bounded by:
East: Land of Sri Kapotheswara Swamy Temple. ***West:*** Land of Uppe Krishnamurthy. ***South:*** R&B Road. ***North:*** Land of Gosangi Bhulokham. with all easementary rights therein.

By, T.SANTHI KAMALA,
Advocate, Amalapuram-533201,
Dr.B.R.Ambedkar Konaseema Dist.
Cell: 98665 45823